ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

రాజేంద్రనగర్ నియోజకవర్గవ్యాప్తంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా చోట్ల పలువురు మాట్లాడుతూ కులవివక్ష నిర్మూలన, సామాజిక సేవలో లీనమై సావిత్రీబాయికి చదువు నేర్పించి సమాజంలో స్త్రీలు కూడా చదువుకోవాలని హితవు చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజానిధులు, కుల, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

–రాజేంద్రనగర్ జోన్ బృందం

- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు


పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్


పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘం సభ్యులు


పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న అధికారులు




బండ్లగూడలో నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ హరికృష్ణ తదితరులు


నివాళులర్పిస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు.


పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పూలే అవార్డుల ప్రదానం


పూలే అవార్డును అందుకుంటున్న శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ బుద్వేల్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్‌కు మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డు వరించింది. తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే 198వ జయంతిని గురువారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో కృషి చేస్తున్న బీసీ సోదరులను గుర్తించి అవార్డులను కేంద్ర బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సాయి మల్లిక్ మాట్లాడుతూ తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు అందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, నవీన్ యాదవ్, విక్రమ్ గౌడ్, నరేశ్ గౌడ్, బీసీ సంఘం అన్ని కులాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్య రాకుండా చూడాలి


మాట్లాడుతున్న బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర

బండ్లగూడ: వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర సూచించారు. వార్డుల వారీగా యాక్షన్ ప్లాన్‌పై హెచ్ఎండబ్ల్యూఎంఎస్అండ్ఎస్‌బీ, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సమస్యలు లేకుండా చూడాలని ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీజీఎం శ్రీనారాయణ, మేనేజర్ శ్రీనివాస్, టెక్నికల్ ఆఫీసర్ ఎల్లమయ్య, మున్సిపల్ ఎస్ఈ ఆర్.శివానంద్, డీఈఈ జి.యాదయ్య, ఏఈఈ రాజ్‌కుమార్, బిల్ కలెక్టర్లు, వాటర్ లైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయ వార్షికోత్సవం


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

మైలార్‌దేవ్‌పల్లి: మార్కండేయనగర్ పోచమ్మ ఆలయ ఎనిమిదో వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి అభిషేకం, హోమం, పూజలు చేశారు. వేద పండితులు భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలు కల్పించారు. సాయంత్రం అన్నదానం నిర్వహించారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రం ఏర్పాటు చేసిన ధ్యాన్యమనో ప్రస్థానం ప్రతినిధులు

బండ్లగూడ: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జాతీయ రహదారి పీరంచెరువు కమాన్ సమీపంలో ధ్యాన్యమనో ప్రస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రస్థానం ప్రతినిధులు మాట్లాడుతూ హైదరాబాద్ సిటీలోని ప్రధాన కూడళ్లల్లో మొత్తం 17 చలివేంద్రాలను ఒకేరోజు షురూ చేశామన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆధ్యాత్మిక విశ్వగురువు, సైంటిఫిక్ యోగి శ్రీ గురు విశ్వస్ఫూర్తి దివ్య ఆశీస్సులతో వీటిని ఏర్పాటు చేశామన్నారు. బాటసారులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బొర్రా రాందాస్ ముదిరాజ్, గోపాలకృష్ణ, సూర్యనారాయణ, రాజేశ్ ముదిరాజ్, సుబ్బరాజు, జగదీష్ ముదిరాజ్, రమాదేవి, సత్యవతి, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'మోదీకి కానుకగా ఇవ్వాలి'


జూకల్‌లో మాట్లాడుతున్న చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

శంషాబాద్ రూరల్: బీజేపీకి ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని మోదీకి కానుకగా ఇవ్వాలని ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాయన్నగూడ, నానాజీపూర్, కాచారం, జూకల్, అలీకోల్‌తండా, పెద్దషాపూర్, మదన్‌పల్లి, మదన్‌పల్లిపాతతండా, పాల్మాకుల, పిల్లోనిగూడ, పెద్దతూప్రలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతానికి అన్యాయం జరిగిందన్నారు. మోదీ నాయకత్వంలో చేవెళ్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు టి.శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య, ప్రేమ్‌రాజ్, రాజేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ


పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సభ్యులు

బండ్లగూడ: రంజాన్ పండుగ సందర్భంగా పీఅండ్‌టీ కాలనీ సోషల్ వర్క్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అబ్దుల్ హఫీజ్‌ఖాన్ నివాసంలో పారిశుధ్య కార్మికులకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా పరిసరాల శుభ్రత కోసం ఉదయాన్నే వచ్చి విధులు నిర్వహిస్తారన్నారు. వారి సేవలను ప్రతిఒక్కరూ గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పీఅండ్‌టీ కాలనీ సోషల్ వర్క్స్ అధ్యక్షుడు సయ్యద్ ఫిరాసద్ హుస్సేన్, జనరల్ సెక్రటరీ అబ్దుల్ హఫీజ్‌ఖాన్, చైర్మన్ మొహమ్మద్ షఫీ, అసోసియేషన్ సభ్యులు ఆరిఫ్, కుతుబుద్దీన్, జావిద్, జాఫర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో రోడ్డు పున:ప్రారంభం


మూసేసిన రోడ్డును పున:ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగరాజు

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నంబర్ 51 గుండా వెళ్లే రోడ్డును మూసి వేశారు. దీంతో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్.నాగరాజు స్థానికులతో కలిసి బుధవారం నిరసన చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి సమస్యను వివరించారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే అధికారులు, సంబంధిత భూ యజమానులతో మాట్లాడి గురువారం ఉదయం జేసీబీతో మూసేసిన రోడ్డును పున:ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ చంద్రాయన్ కాలనీ నుంచి సాయిబాలాజీ నగర్, వెస్టెండ్ కాలనీ మీదుగా సన్‌సిటీ వెళ్లే ఈ రోడ్డు అనేక కాలనీలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కారం అయ్యిందని, ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మోదీతోనే స్త్రీ సాధికారత సాధ్యం

అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ జేఎండీ కొండా సంగీతారెడ్డి


టెలికామ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న సంగీతారెడ్డి, ఇతర నాయకులు, మహిళా ప్రతినిధులు

గచ్చిబౌలి: మహిళలంతా బీజేపీ వెంటేనని, ప్రధాని మోదీతోనే స్త్రీ సాధికారత సాధ్యమని అపోలో గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ జేఎండీ కొండా సంగీతారెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని టెలికామ్‌నగర్‌లో గురువారం రాత్రి ఆమె ప్రచారం చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కారు మహిళల అభివృద్ధికి ఎన్నో పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ముద్రా, పీఎం విశ్వకర్మ పథకాల ద్వారా చిరు వ్యాపారాలు చేసుకునే మహిళలకు నరేంద్రమోడీ ఆర్థిక చేయూత అందించారన్నారు. ఇక స్టార్టప్ ఇండియా మహిళా పారిశ్రామిక వేత్తలకు భరోసా కల్పించారన్నారు. నరేంద్ర మోడీ సాహోసోపేత నిర్ణయాలతో ఇవాళ భారతదేశం ప్రపంచంలో అయిదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. మరోసారి ప్రజలంతా మోడీ సర్కార్ ఏర్పాటుకు కృషి చేయాలని, అందులో భాగంగా చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. ప్రచార ప్రారంభంలో బెలూన్లను ఎగురవేశారు. అంతకుముందు బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో వందలాది మంది మహిళలతోపాటు బీజేపీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనువిందు ..కూచిపూడి నృత్యప్రదర్శన



మాదాపూర్: శిల్పారామంలో గురువారం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన ప్రముఖ భరత నాట్య కళాకారిణి భావన వెంకటేశ్వర కుమార్తె ధన్యశ్రీ భరతనాట్య ప్రదర్శనతో అలరించింది. ఇందులో పుష్పాంజలి, గణేశకృతి, త్రినాథ కౌతం, శృంగారపురదీశ్వరి, తిల్లాన అంశాలను ప్రదర్శించింది. అమృత ఆర్ట్స్ అకాడమీ గురువు సాయిగీత శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనతో అలరించారు. బ్రహ్మాంజలి, మూషికవాహన, నర్తనం గణపతిం, రామాయణశబ్దం, కృష్ణశబ్దం, బాలగోపాల తరంగం, తిల్లాన అంశాలను వార్షిత, వినోద, సంహిత, జాహ్నవి, లక్ష్మి, నందిని, కాత్యాయిని, రోహిని, దీక్ష, సహస్ర, శ్రీజ, తేజ, తుషార ప్రదర్శించారు.

బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

చాంద్రాయణగుట్ట: బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి శ్రీనివాస్ యాదవ్ గురువారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నాయకులను కలుసుకున్నారు. పార్టీ చాంద్రాయణగుట్ట ఇన్‌చార్జి ముప్పిడి సీతారాం రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకొని పార్టీ విజయం కోసం తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్ హయాంలోనే కొనసాగిందని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో అత్యధిక స్థానాలలో విజయం సాధించి తెలంగాణ వాణి వినిపించేందుకు కార్యకర్తలంతా కష్టపడి పని చేయాలన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల నాయకులు జమ్మిచెట్టు రాజు, నరేష్, బాలరాజు, దిలీప్, సాయి పాల్గొన్నారు.

'సండే ఈవినింగ్ టాక్'

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం 'సండే ఈవినింగ్ టాక్' కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ కార్యక్రమం సాగుతుంది. 'ఆధ్యాత్మికత' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రియేటివ్ యాక్టివిటీస్, గేమ్స్, ఫన్, లెర్నింగ్, మెడిటేషన్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 040–23001234 లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

పాతబస్తీలో పారిశుధ్య సిబ్బంది స్పెషల్ డ్రైవ్

చార్మినార్: ఈద్–ఉల్–ఫితర్ పండుగను పురస్కరించుకొని చార్మినార్, మక్కా మసీదు, గుల్జార్‌హౌజ్, పత్తర్‌గట్టి, మదీనా తదితర ప్రధాన రోడ్లలో గురువారం ఉదయం జోనల్ కమిషనర్ వెంకన్న పారిశుధ్య సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మదీనా నుంచి శాలిబండ చౌరస్తా వరకు పారిశుధ్య సిబ్బందిని అత్యధిక సంఖ్యలో రంగంలోకి దింపి వీధుల్ని శుభ్రం చేయించారు. మక్కా మసీదు, చార్మినార్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించారు. మీరాలం ఈద్గాతో పాటు మక్కా మసీదు ప్రాంగణంలో ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించనున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు దగ్గరుండి తగిన ఏర్పాట్లు చేశారు.

పుస్తకావిష్కరణ

గన్‌ఫౌండ్రీ: ప్రతి వ్యక్తి జీవితంలో ఒక కథ ఉంటుందని దానికి అక్షరబద్ధం చేసే సామర్థ్యం ఉన్నవారు కథారూపంలోకి తెస్తారని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య సీతారామారావు అన్నారు. గురువారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పీవీ సాహిత్యపీఠం ఆధ్వర్యంలో రచయిత్రి డాక్టర్ కె.పద్మలత రచించిన మార్పు మంచిదే పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు.

జలమండలి ఆధ్వర్యంలో తాగునీటి కేంద్రాలు


జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రం

రాజేంద్రనగర్: జలమండలి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో 10 ఉచిత మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు రాజేంద్రనగర్ బుద్వేల్ సెక్షన్ జలమండలి మేనేజర్ రామ్ నర్సింహా రెడ్డి తెలిపారు. గురువారం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రయాణికులు, విద్యార్థులు ప్రజల సౌకర్యార్థం తాగు నీరు అందించాలనే ఉద్దేశంతోనే అత్తాపూర్, హైదర్‌గూడ, ఆరాంఘర్, ఉప్పర్‌పల్లి బస్టాండ్లతో పాటు సులేమాన్‌నగర్, పీడీపీ చౌరస్తాల్లో వీటిని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సెంటర్ వద్ద చల్లటి తాగునీరు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

'రంజిత్‌రెడ్డి గెలుపు తథ్యం'


కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, తదితరులు

మియాపూర్ : చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి విజయం తథ్యమని అత్తాపూర్ డివిజన్ ఆ పార్టీ అధ్యక్షుడు గొంది ప్రవీణ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. డివిజన్‌లోని పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు రంజిత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు. అత్తాపూర్ డివిజన్ కార్యాలయంలో గురువారం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి అన్ని ప్రాంతాలకు ఒకేలా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్, మహిళా అధ్యక్షురాలు రమాదేవి, మధుసూదన్, మూర్తి, రవి, కిరణ్, పద్మలత, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రంజాన్ మార్కెట్



చార్మినార్: పాతబస్తీలో నెల రోజుల పాటు కొనసాగిన రంజాన్ మార్కెట్ ముగిసింది. గురువారం వీధులన్నీ ఖాళీగా కనిపించాయి. రంజాన్ పండుగ కావడంతో తెల్లవారుజాము వరకు రంజాన్ మార్కెట్ కొనసాగిన ప్రధాన రహదారులు బోసిపోయి కనిపించాయి. మదీనా నుంచి మక్కా మసీదు వరకు నెల రోజులుగా ప్రధాన రోడ్డులో రంజాన్ మార్కెట్ కొనసాగింది. తమకు అవసరమైన వస్తువులను ఖరీదు చేయడానికి నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు పాతబస్తీకి వచ్చేవారు. దీంతో నెల రోజుల పాటు చార్మినార్ పరిసరాలు రంజాన్ మార్కెట్‌తో కిటకిటలాడాయి. ఈ నెల 9,10వ తేదీల్లో ఇసుక వేస్తే రాలనంత జనం రంజాన్ మార్కెట్‌లో సందడి చేశారు. ఇలా నెల రోజుల పాటు కొనసాగిన రంజాన్ మార్కెట్ ఈదుల్ ఫితర్ పండుగతో ముగిసింది.

ఘనంగా రంజాన్ వేడుకలు

- ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు

రాజేంద్రనగర్ నియోజకవర్గవ్యాప్తంగా రంజాన్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లింలు పెద్ద ఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులకు వివిధ పార్టీల నేతలు అలయ్‌బలయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఆయా చోట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

–శంషాబాద్, మణికొండ



ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సంజయ్‌యాదవ్


నార్సింగిలో ముస్లింలకు శుభాకాంక్షలు చెబుతున్న వెంకటేశ్‌యాదవ్, అశోక్‌యాదవ్


మణికొండలో శుభాకాంక్షలు చెబుతున్న మల్లేశ్, రామకృష్ణారెడ్డి

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9553955684
9010221230